తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
3 మార్చి 2026



# ప్రజా పాలనలో విద్యా విప్లవానికి శ్రీకారం

## రేవంత్ సర్కార్‌తో తెలంగాణ విద్యా రంగంలో పెను మార్పులు

- 2026-27 నుంచి 100 నియోజకవర్గాల్లో 200 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్
- నర్సరీ నుంచి 12వ తరగతి వరకు అత్యాధునిక సౌకర్యాలు
- విద్యా కమిషన్ నివేదిక సమర్పణ.. సీఎం సానుకూల స్పందన
- స్కూల్ బస్సు నెట్‌వర్క్, ఫీజు నియంత్రణ, ఉపాధ్యాయుల పనితీరు ఆధారిత ప్రమోషన్లు

**తాండూరు, మార్చి 2 (జనం సాక్షి):** రేవంత్ సర్కార్ ప్రజా పాలనలో తెలంగాణ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. వచ్చే విద్యా సంవత్సరం (2026-27) నుంచి రాష్ట్రవ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లోని 100 మండలాల్లో 200 పాఠశాలలను అత్యాధునిక సౌకర్యాలతో 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్'గా అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలాల్ చంద్రశేఖర్ గౌడ్ పేర్కొన్నారు.

ఈ పాఠశాలల్లో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు పూర్తిస్థాయి విద్య అందుబాటులోకి రానుందని ఆయన తెలిపారు. విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి నేతృత్వంలోని బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి 'ఎడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ 2026: విజన్ ఫర్ ఇంక్లూజివ్ ఎక్సలెన్స్' పేరుతో సమగ్ర నివేదికను సమర్పించింది. గత 14 నెలలుగా కమిషన్



తీవ్రంగా శ్రమించి రాష్ట్రవ్యాప్తంగా 305 విద్యా సంస్థలను సందర్శించి క్షేత్రస్థాయి పరిశీలన చేసింది. పంజాబ్, హర్యానా, కేరళ వంటి రాష్ట్రాలు, మలేషియా, వియత్నాం, అమెరికా వంటి దేశాల్లోని ప్రభుత్వ పాఠశాలల పనితీరును అధ్యయనం చేసి, తల్లిదండ్రుల సంఘాలు, టీచర్ యూనియన్లు,

➤ లోపలి పేజీలో



# హోరాహోరీగా బండలాగుడు పోటీలు

- పోటీలను ప్రారంభించిన చుక్కాపూర్ సర్పంచ్ మాకం వీరేశలింగం
- ఆమనగల్ మున్సిపల్ కౌన్సిలర్ పాపిశెట్టి రాము

తలకొండపల్లి మార్చి 02(జనంసాక్షి): మండల పరిధిలోని కలికిదోన గోపాల స్వామి జాతర బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో సోమవారం జిల్లాస్థాయి కాడెద్దుల బండలాగుడు పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం, ఆమనగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పాపిశెట్టి రాము ప్రారంభించారు. పోటీలను తిలకించేందుకు వందలాదిమంది ప్రజలు తరలివచ్చారు. పోటీలో గెలుపొందిన వృషబాల యజమానులు కడారి పెద్ద జగ్గయ్యకు ప్రథమ బహుమతి రూ,25 వేలు,బైకని రామస్వామి,కి ద్వితీయ బహుమతి రూ,15 వేలు,గోసుల కృష్ణయ్య,కు తృతీయ బహుమతి రూ,10 వేలు,బైకని మల్లయ్య,కు చతుర్థి బహుమతి రూ,5 వేలు,అదేవిధంగా పోటీల్లో పాల్గొన్న 9 వృషబాల జతల యజమానులకు రూ,3 వేల చొప్పున కన్సోలేషన్ బహుమతి గా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ సిద్ధాంతి పట్టాభి రామశర్మ,కృష్ణమూర్తి శర్మ,ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ లావణ్య శ్రీనివాస్,పంచాయితీ వార్డు సభ్యులు,వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు, భక్తులు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహేశ్వరంలో ప్రైవేట్ హాస్పిటల్స్ మాఫియా!

- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు...?
- ధనార్జనే ధ్యేయంగా వైద్య సేవలు...!
- ప్రైవేట్ హాస్పటలల్లో మౌలిక సదుపాయాలు కరవు

➤ మెయిన్‌లో..

# నూతన వార్డు సభ్యులకు శిక్షణ తరగతుల కార్యక్రమం



**శంకర్ పల్లి,మార్చి 02(జనంసాక్షి) :** మండలంలోని నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు మరియు ఉపసర్పంచ్ లకు ఐదు రోజుల పాటు శిక్షణ తరగతులు జరగనున్నాయి. మొదటి రోజు అయిన సోమవారం మోకిలా రైతు వేదికలో శిక్షణ తరగతులు ప్రారంభం కాగా శిక్షణ తరగతులలో భాగంగా ఉప సర్పంచ్, వార్డు సభ్యులు వారి వారి పరిచయాల అనంతరం మొదటిరోజు ఆదర్శ గ్రామాలు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు, మిషన్ భగీరథ నీరు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, ఎంపీ ఓ గిరిరాజ్, మోకిల సర్పంచ్ శేఖర్, టిఓటిలు చరణ్ తేజ, రామకృష్ణ, రమేష్ మరియు ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ స్థాయి కరాటే పోటీల్లో తలకొండపల్లి కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

**తలకొండపల్లి మార్చి 02(జనంసాక్షి):** ప్రపంచ స్థాయి కరాటే పోటీల్లో అరుదైన రికార్డు సాధించిన తలకొండపల్లి కేజీవీబీ విద్యార్థులు సత్తా చాటారు. కాటేదాన్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం వరల్డ్ నకాయమ్ చోటోఖాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో హన్సిసి అమర్ సింగ్ నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీలలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీలో తలకొండపల్లి కెజీవీబీ విద్యార్థులు పాల్గొని సత్తా చాటి శ్రీవాణి, మధుప్రియ, నిహారిక, నికిత, కావ్యశ్రీ, పల్లవి, గాయత్రి, నందిని, కావేరి ,శ్రీవాణి, సరోజ, శాలిని, అంకిత, పల్లవి, చంద్రకళ, మేఘనలకు బంగారు పతకాలు సాధించారు. అనూష, సహారిక,అనిత, భాగ్యశ్రీ, శ్వేతలు వెండి పతకాలు గెలుపొందారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులకు ప్రధానోపా ధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయుల బృందం,పిఈటి మమత, అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్, కరాటే శిక్షకులు మహేష్, అంజలి, నాగజ్యోతి,సతీష్,లు అభినందించారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



ఉప్పల్ మార్చి 02 (జనంసాక్షి): ఉప్పల్ నియోజకవర్గంలో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో పరీక్షా సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో హబ్సిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభమయ్యే వార్షిక పరీక్షల దృష్ట్యా అవసరమైన పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి విద్యార్థులందరికీ పరీక్షా పలక, కలం, పెన్సిల్, పెన్సిల్ కరుకుదీసే పరికరం, రబ్బరు, కొలమానం వంటి అవసరమైన సామాగ్రిని స్వహస్తాలతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని పట్టుదలతో శ్రమిస్తే లక్ష్యాలను సాధించడం సులభమవుతుందని సూచించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహణ




ఉప్పల్ మార్చి 02 (జనంసాక్షి): ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించే దిశగా పలు పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు డాక్టర్ కల్యాణ లక్ష్మి మాట్లాడుతూ శాస్త్రవేత్తలు చేసిన ఆవిష్కరణలు దేశ అభివృద్ధికి పునాదిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. విజ్ఞానం ద్వారా సమాజంలోని అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారాలు సాధ్యమవుతాయని, విద్యార్థులు పరిశోధనాత్మక ఆలోచనలను అలవరుచుకోవాలని సూచించారు. కళాశాల అధిపతి మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవం ఉద్దేశ్యం శాస్త్రీయ ఆలోచనలను ప్రోత్సహించడం, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడం అని వివరించారు. పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకుండా విజ్ఞానాన్ని ప్రాయోగికంగా వినియోగించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. వ్యాసరచన, ప్రశ్నోత్తరాలు, విజ్ఞాన ప్రదర్శనలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

### రూ.13,250 నగదు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం

సికింద్రాబాద్ (జనంసాక్షి): లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ13,250నగదు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ విజయ్ తెలిపిన వివరాల ప్రకారం, లాలాపేటలోని కార్తీక్ గార్డెన్స్‌లో సోమవారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది. విశ్వసనీయ సమాచారంతో సికింద్రాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్, లాలాగూడ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో జగన్నాధరావు, వెంకట ఐలయ్య, మహ్మద్ సలీమ్, రామచంద్ర రాజు, గంట శ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య, బాలకృష్ణలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.13,250 నగదు, 7 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

### ఉప్పల్ డివిజన్‌కు భారీ నిధులు

## సీసీ రోడ్లకు రూ.40 లక్షలు మంజూరు



ఉప్పల్ మార్చి 02 (జనంసాక్షి): ఉప్పల్ డివిజన్ అభివృద్ధికి మరోసారి భారీ నిధులను రాబట్టినట్లు ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. డివిజన్‌ను నగరంలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. డివిజన్ పరిధిలోని శ్రీశక్తి కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో మరింత సమస్యలు తలెత్తుతున్నాయని కాలనీవాసులు పేర్కొన్నారు. రహదారి సదుపాయం లేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. శ్రీశక్తి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం మరియు మరమ్మతుల కోసం రూ.40 లక్షల నిధులు మంజూరు చేయించామని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా నిధుల మంజూరు పత్రాలను కాలనీ అసోసియేషన్ ప్రతినిధులకు ఆయన అందజేశారు. కాలనీ అభివృద్ధి కోసం ప్రభుత్వం సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీశక్తి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సి. శ్రీనివాసులు రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వరుణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఈ. శంకరయ్య, ప్రధాన కార్యదర్శి టి. కమలాకర్, రాజు, వెంకట సుబ్బారావు, సిహెచ్. ప్రకాష్ రావు, మామిండ్ల మల్లేష్ పాల్గొన్నారు. స్థానికులు నిధుల మంజూరుకు పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### ఉద్యమకారులు ఎమ్మెల్యే కు వినతిపత్రం



తాండూరు మార్చి 2 (జనంసాక్షి): ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని తాండూరు ఉద్యమ కారులు కోరారు. తాండూరు నియోజకవర్గ ఉద్యమకారులు సోమవారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కలిసి ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం పింఛన్ మరియు గుర్తింపు కార్డులను వెంటనే ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా ఫిబ్రవరి 23న హైకోర్టు కూడా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం పింఛను గుర్తింపు కార్డు ఎనిమిది వారాల్లోగా ఇవ్వాలని ఆదేశం ఇవ్వడం జరిగింది. దీనిని కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని పోయి వెంటనే సీఎం కు చెప్పి తాండూర్లో ఉన్నటువంటి ఉద్యమకారులకు పై పేర్కొన్న సంక్షేమ పథకాలు వెంటనే ఇవ్వాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అర్హులైన ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇళ్లను డబుల్ బెడ్ రూమ్లను ఇస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసిందని ఉద్యమకారులు ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు. మీరైనా ఉద్యమకారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో ఉద్యమకారులు ఫెరోజ్ ఖాన్, జిలాని, కేశవులు, వాజిద్ మియా, ప్రకాష్ గౌడ్, మల్లేష్, కాసిం పాషా, వీరమని, నూరుద్దీన్, రామ్ రెడ్డి, దొమ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, సతీమణి, బంటారంభద్రేశ్వర్ ,నరేష్, రాథోడ్ ,బాబాసాహెబ్ ఎల్‌ఐసి నరసింహ బాబు, వెంకటయ్య లక్ష్మణ్ ఉద్యమకారులు పాల్గొన్నారు.

### రైతన్న కష్టాలను కళ్లకు కట్టిన విద్యార్థులు కరువు పరిస్థితులపై హృదయాన్ని హత్తుకున్న నాటిక



అంబర్‌పేట్ 02 (జనంసాక్షి): నగరంలోని ఓ పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు రైతుల కష్టజీవితాన్ని ప్రతిబింబిస్తూ చైతన్య నాటికను ప్రదర్శించారు. కరువు పరిస్థితులు, ఎండిపో యిన పంటలు, అప్పుల భారంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బంది లను చిన్నారులు హృదయానికి హత్తుకునేలా ఆవిష్కరించారు. పల్లె వాతావరణాన్ని ప్రతిబింబించేలా వేదికను ప్రత్యేకంగా అలంకరిం చారు. గుడిసె నమూనాలు, పంట పొలాల దృశ్యాలు, గ్రామీణ జీవన విధానాన్ని సూచించే వస్తువులతో సహజత్వాన్ని తీసుకొచ్చారు. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు రైతు కుటుంబ సభ్యుల పాత్రలను పోషిస్తూ సహజమైన భావ వ్యక్తీకరణతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. నాటికలో కరువు కారణంగా పంటలు నష్టపోవడం, అప్పులు తీర్చలేక రైతు పడే ఆవేదన, కుటుంబ సభ్యుల మధ్య జరిగే సంభాషణలు భావోద్వేగాలను రేకెత్తించాయి. రైతు సంక్షేమం కోసం సమాజం ముందుకు రావాలనే సందేశాన్ని చిన్నారులు స్పష్టంగా తెలియజేశారు. నిరైతు సంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది అనే అంశాన్ని బలంగా వినిపించారు. కార్యక్రమాన్ని వీక్షించిన ఉపాధ్యాయు లు, తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు. చదువుతో పాటు సామాజిక సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విద్యార్థుల నాటిక ప్రేక్షకులను ఆలోచిం పజేసేలా నిలిచింది. రైతన్న కష్టం, ఆయన జీవన పోరాటం పట్ల గౌరవం పెంపొందించాలనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

## కాచిగూడలో ప్రత్యేక డ్రైవ్



కాచిగూడ మార్చి 02 (జనంసాక్షి): కాచిగూడ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నగర ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ పోరాటాలు తీవ్రతరం కావడంతో సికింద్రాబాద్ జోన్ ట్రాఫిక్ డీసీపీ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. డీసీపీ అనిల్ కుమార్, అదనపు డీసీపీ రాము లు, ఏసీపీ శ్రీనివాస్, కాచిగూడ ట్రాఫిక్ సిఐ వీర కోశిక్ ఆధ్వర్యంలో అధికారులు ఆకస్మికంగా గూడిసెలు వేసుకొని రహదారుల వెంట వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకున్నారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని హెచ్చరించి, కొన్ని చట్టవిరుద్ధ నిర్మాణాలను తొలగించారు. అధికారులు మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, రహదారులను స్వచ్ఛంగా ఉంచి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడం తమ లక్ష్యమని తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్ సందర్భంగా పలువురికి చలానాలు విధించి, అవగాహన కల్పించారు. స్థానికులు ట్రాఫిక్ పోలీసుల చర్యలను అభినందిస్తూ, ఇటువంటి తనిఖీలు తరచూ నిర్వహించాలని కోరారు.

### మౌలాలి ప్రజావాణికి 3 ఫిర్యాదులు



మల్కాజిగిరి మార్చి 2(జనంసాక్షి) : మౌలాలి సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మూడు ఫిర్యాదులు అందినట్లు డిప్యూటీ కమిషనర్ గోపాల రావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ఈ విభాగానికి వచ్చిన ఫిర్యాదుల్లో రెండు ఆస్తి పన్ను (ప్రాపర్టీ టాక్స్)కు సంబంధించినవి కాగా, మరొకటి విద్యుత్ విభాగానికి చెందినదని ఆయన పేర్కొన్నారు. అందిన ఫిర్యాదులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తక్షణమే పరిష్కరించేలా సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు డిసి వెల్లడించారు. ప్రతి సోమవారం మౌలాలి సర్కిల్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో ప్రజలు తమ ఫిర్యాదులను, సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

# భారత రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడిచేలా రాహుల్ గాంధీ ప్రవర్తన

- ఒక వర్గానికి మాత్రమే కొమ్ము కోస్తున్న కాంగ్రెస్
- బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి

**వికారాబాద్ మార్చి 2, (జనంసాక్షి):** వికారాబాద్ అనంతగిరి హరిత రిసార్ట్ లో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వికారాబాద్ పర్యటనను అడ్డుకునే ప్రయత్నం చేసిన భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి వారి అనుచరులను, పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి వికారాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు, ఈ సందర్భంగా బిజెపి వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలతో పోటీపడుతూ ఆధునిక రంగాల్లో భారత్ ముందుండే విధంగా ప్రధానమంత్రి మోడీ విధి విధానాలు రూపొందిస్తూ ముందుకు సాగుతుంటే ఏఐ టెక్నాలజీ విషయంలో మరియు దేశ భద్రత విషయంలో అవగాహన లోపంతో ప్రధాని నరేంద్ర మోడీపై బీజేపీ పార్టీపై రాహుల్ గాంధీ చేస్తున్న అసత్యకరమైన అనుచిత వ్యాఖ్యలకు బదులు చెప్పడానికే ఆయన పర్యటనను అడ్డుకునే ప్రయత్నం చేశామని, పోలీసులు ఎన్ని నిర్బంధాలు చేసినా భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పనిచేస్తూనే ఉంటుందన్నారు, కాంగ్రెస్ అంటే ముస్లిం ముస్లిం అంటే కాంగ్రెస్ అనే విధంగా ఒకే వర్గానికి ప్రాధాన్యతలు కల్పిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి మాటలు



హిందూ సమాజాన్ని ఎంతో అభద్రతకు గురి చేస్తున్నాయని రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి ఒకరిని మించి మరొకరు ముస్లిం పక్షపాతులుగా రాష్ట్రంలో పాలన కొనసాగించడం భారత రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడిచే విధంగా ఉన్నాయని, భారతదేశంలో అన్ని మతాలకు అన్ని కులాలకు సమానత్వానికి ప్రతీకగా ఉన్న తరుణంలో రాష్ట్రంలో మత ప్రతిపాదికన పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ సర్కార్ ను అతి త్వరలో రాష్ట్రంలో కూలగొట్టి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు, అరెస్ట్ అయ్యిన వారిలో బిజెపి జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య, ఐటి సెల్ ఇన్చార్జి రవీందర్ కనకాల, సోషల్ మీడియా ఇంచార్జ్ తడకల మోహన్ రెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

# వడ్త్యయ నరసింహ నాయక్‌కి

## ఘన నివాళులర్పించిన

కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, మార్చి 2 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని బంజారా కాలనీ వ్యవస్థాపకులు శ్రీ.శే. వడ్త్యయ నరసింహ నాయక్ 14వ వర్ధంతి సందర్భంగా హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కాలనీవాసులతో కలిసి వారి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ వడ్త్యయ నరసింహ నాయక్ బంజారా కాలనీ అభివృద్ధికి బలమైన పునాది వేసిన మహనీయుడు అని కొనియాడారు. ఆయన దూరదృష్టి, నాయకత్వం వల్లే ఈ కాలనీ నేడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. కాలనీ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కాలనీ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కాలనీవాసులు బాలూ, కె శంకర్, కె జంజ్యు నాయక్, యమ్ రఘుపతి, కె మోహన్, కె భరత్, బి చిరంజీవి, జి బాలూ, జె పంతు, యమ్ మోహన్, శంకర్, అమ్మాల్, శివ, బి పణ్య, శక్రు, కె లక్ష్మణ్, కైలాష్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ వరం

పోల్కంపల్లి సర్పంచ్ కొండల్ గౌడ్



**ఇబ్రహీంపట్నం, మార్చి 2(జనంసాక్షి):** పేద ప్రజల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ వరంలాంటిదని పోల్కంపల్లి గ్రామ సర్పంచ్ గుండ్ల కొండల్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ గుండ్ల కొండల్ గౌడ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ఎనిమిది మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పేద ప్రజల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ వరం అని అన్నారు. వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కావలి వెంకటేష్ ముదిరాజ్ వార్డు సభ్యులు మాద్గుల కర్ణాకర్ రెడ్డి, కంబాలపల్లి బాల్ రాజ్, గుండ్ల బాలమణి అశోక్ గౌడ్, కావలి సుధారాణి వెంకటేష్ ముదిరాజ్, సుక్క మేఘన మహేందర్, చేపూరి స్వాతి శ్రీనివాస్, గునుకుల మల్లేష్ యాదవ్, కట్ట పార్వతిశంకర్, మున్గనూరి మనోరమ పురుషోత్తం, మాచర్ల మమత నరేష్, గుండ్ల భాస్కర్ గౌడ్, గూడెం శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పారిశుధ్యం నిర్లక్ష్యం

# చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### బెదిరింపులకు పాల్పదేవారిపై చర్యలు తీసుకోవాలి

### సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్

**మహేశ్వరం,మార్చి 2 (జనంసాక్షి):** మహేశ్వరం మండలంలోని సిరిగిరిపురం గ్రామంలో పారిశుధ్యం నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్,గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కాసుల సురేష్, గ్రామస్తులు మాట్లాడుతూ...సిరిగిరిపురం గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే 61 లో సుమారు 40 చెట్లు,పల్లె ప్రకృతి వనంలో ఉన్న 100 పచ్చని చెట్లను ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే నరికివేశారన్నారు.నాయి బ్రాహ్మణ,వడ్డెర కులస్తులకు చెందిన శ్మశాన వాటికను కబ్జా చేయడానికి ఫ్రీకాస్ట్ వేశారన్నారు.సిరిగిరిపురం గ్రామంలో నెలకొన్న సమస్యలపై స్థానిక సర్పంచ్ కు ఫిర్యాదు చేస్తే తన భర్త దయ్యాల శ్రీనుకు తెలపాలని చెబుతుందన్నారు.సర్పంచ్ భర్త దయ్యాల శ్రీను బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు.బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిగిరిపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రాణం తీయకముందే హెల్మెట్ ధరించండి

### వాయుపురిలో పోలీసుల వినూత్న ప్రచారం

### వాహనదారులకు హెల్మెట్ బ్యాంక్ ద్వారా హెల్మెట్ల పంపిణీ



**మల్కాజిగిరి మార్చి2 (జనంసాక్షి):** ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను రక్షించుకోవాలని ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ లక్ష్మీ సూచించారు.మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు సోమవారం వాయుపురిలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి, వారికి రోడ్డు ప్రమాదాల తీవ్రతపై కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ప్రాణరక్షక కవచంలా ఎలా పనిచేస్తుందో వివరించారు .కేవలం జరిమానాలు విధించడమే లక్ష్యం కాకుండా, వాహనదారుల్లో మార్పు తీసుకురావడానికి పోలీసులు'హెల్మెట్ బ్యాంక్' అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. హెల్మెట్ లేని వారికి ఈ బ్యాంక్ ద్వారా తాత్కాలికంగా ఒక హెల్మెట్‌ను అందజేశారు. సాయంత్రం లోపు కొత్త హెల్మెట్ కొనుగోలు చేసి, పోలీసులు ఇచ్చిన హెల్మెట్‌ను తిరిగి డిపాజిట్ చేయాలని నిబంధన విధించారు. ఈ విధానం వల్ల వాహనదారుల్లో బాధ్యత పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.. కమిషనరేట్ పరిధిలోని అన్ని ప్రధాన కూడళ్లలో ఈ అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ట్రాఫిక్ ఏసీపీ,సిఐ,ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

## మోత్కూర్ బిజెపి నాయకులు

### మోత్కూర్ మాజీ సర్పంచ్ గేరిగేంటి కేశవులు



**దోమ (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గేరిగేంటి కేశవులు ,దోమ మండల ప్రధాన కార్యదర్శి దోమ నర్సిములు, బూత్ అధ్యక్షులు మదుగు మల్లేశం, బీజేపీ సీనియర్ కార్యకర్తలు మదుగు వెంకటయ్య, బోయిని సారంగి, కైరం కొండ రామలింగం,వార్డ్ మెంబర్ రంగంపల్లి చెన్నయ్య,సాకలి బిచ్చయ్య, సీత్య కృష్ణయ్య, గేరిగేంటి సారంగి, మంగలి తిరుపతి,జన్నపీసు మల్లేశం, చాకలి కృష్ణయ్య,తిరుమలి చెన్నయ్య, కుమ్మరి ఎల్లయ్య, బోయిని వెంకట్ రాములు, జీడి చెన్నయ్య,సాకలి నాగరాజు, మాణిక్య రాజు, కోలుబాయి రాఘవేందర్, పాలేపల్లి యాదయ్య, బీజేపీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

### రాములగుట్ట సంయుక్త కార్యదర్శి తోట పరమేశ



**శామీర్ పేట, (జనంసాక్షి) :**ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని రాములగుట్ట నూతన కమిటీ సంయుక్త కార్యదర్శి తోట పరమేశ అన్నారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్ రాములగుట్ట సంయుక్త కార్యదర్శిగా తోట పరమేశ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష్మాపూర్ ప్రజాప్రతినిధులు, పెద్దలు, యువకులు సహకారంతో రాములగుట్ట కమిటీ కార్యవర్గంతో కలిసి రాములగుట్ట అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో రాములగుట్ట సంయుక్త కార్యదర్శి గా ఎన్నుకున్నందుకు నాకు సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# దోమల నివారణకు చర్యలు తీసుకోండి



**నిజాంపేట్ (జనంసాక్షి):** జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్లోని ప్రజావాణిలో సిపిఐ ఆధ్వర్యంలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభి ఒదెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో చెరువులు, కుంటలలో గుర్రపు డెక్కలతో నిండిపోవడం వల్ల వాటిని ఆధారం చేసుకొని దోమలు ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా వ్యాప్తి చెంది ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయి అని అన్నారు. కనుక దోమలను అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున నిరసనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి, పి. కవిత, శివ రెడ్డి పాల్గొన్నారు.

# మూర్ఛ.. నాడీ సంబంధిత రుగ్మత

**మూర్ఛ అనేది పునరావృత మూర్ఛలతో కూడిన నాడీ సంబంధిత రుగ్మత. ముఖ్యంగా, మూర్ఛలు ఎల్లప్పుడూ నాటకీయంగా కనిపించవు. కొంతమంది పిల్లలు కొన్ని సెకన్ల పాటు ఖాళీగా చూస్తూ ఉండవచ్చు, వాక్యం మధ్యలో ఆగిపోవచ్చు లేదా కొద్దిసేపు గందరగోళంగా కనిపించవచ్చు. మరికొందరు కుదుపు కదలికలు లేదా పూర్తి శరీర మూర్ఛలను అనుభవించవచ్చు. మీ పిల్లల నిర్దిష్ట మూర్ఛ నమూనాను గుర్తించడం భయాందోళనలను తగ్గిస్తుంది మరియు ప్రశాంతంగా, తగిన చర్య తీసుకోవడానికి అనుమతిస్తుంది. జ్ఞానం భయాన్ని భర్తీ చేస్తుంది.**

మూర్ఛ చికిత్సలో అతి ముఖ్యమైన అంశాలలో ఒకటి మూర్ఛ ట్రిగ్గర్‌లను అర్థం చేసుకోవడం. ట్రిగ్గర్‌లు పిల్లల నుండి పిల్లలకు మారుతూ ఉంటాయి, కొన్ని నమూనాలు సాధారణంగా గమనించబడతాయి. నిద్ర లేకపోవడం అత్యంత శక్తివంతమైన ట్రిగ్గర్‌లలో ఒకటి; ఒక్క అర్ధరాత్రి కూడా మెదడు యొక్క మూర్ఛ పరిమితిని తగ్గిస్తుంది. ఆహార కారకాలు కూడా పాత్ర పోషిస్తాయి; భోజనం దాటవేయడం, ఎక్కువసేపు ఉపవాసం ఉండటం, నిర్జలీకరణం మరియు రక్తంలో చక్కెర స్థాయిలలో ఆకస్మిక హెచ్చుతగ్గులు సున్నితత్వాన్ని పెంచుతాయి. భావోద్వేగ ఒత్తిడి, ఉత్సాహం మరియు ఆందోళన కూడా కొంతమంది పిల్లలలో మూర్ఛలను



రేకెత్తిస్తాయి. మందుల మోతాదులను కోల్పోవడం లేదా వాటిని సక్రమంగా తీసుకోకపోవడం ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతుంది. జ్వరం మరియు ఇన్ఫెక్షన్లు చిన్న పిల్లలలో, ముఖ్యంగా జ్వరసంబంధమైన ఎపిసోడ్‌లకు గురయ్యే వారిలో మూర్ఛలను రేకెత్తిస్తాయి. తక్కువ శాతం పిల్లలలో, మెరుస్తున్న లైట్లు లేదా ఎక్కువసేపు స్క్రీన్‌కు గురికావడం ట్రిగ్గర్‌లుగా పనిచేస్తాయి, ముఖ్యంగా స్క్రీన్ సమయం తగినంత నిద్రకు ఆటంకం కలిగించినప్పుడు.

మూర్ఛ సమయంలో ఎలా స్పందించాలో తెలుసుకోవడం ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. మూర్ఛ సమయంలో, పిల్లవాడిని జాగ్రత్తగా పక్కకు తిప్పి, తలకు మెత్తగా కుషన్ పెట్టడం మరియు సమీపంలోని వస్తువులను క్లియర్ చేయడం వల్ల గాయం కాకుండా ఉంటుంది. నోటిలో ఏమీ ఉంచకూడదు మరియు కదలికలను అదుపు చేయకూడదు. చాలా మూర్ఛలు కొన్ని నిమిషాల్లోనే ఆగిపోతాయి. మూర్ఛ ఐదు నిమిషాల కంటే ఎక్కువ కాలం కొనసాగితే, కోలుకోకుండా పునరావృతమైతే, లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా తీవ్రమైన గాయాన్ని కలిగిస్తే అత్యవసర వైద్య సహాయం అవసరం.

ఇంట్లో భద్రతా చర్యలు స్వతంత్రతను పరిమితం చేయకుండా భరోసాను అందిస్తాయి. ఔషధాల యొక్క కట్టుబడి ఉండటం మూర్ఛ నియంత్రణకు మూలస్తంభంగా ఉంది. ప్రతి రోజు ఒకే సమయంలో స్థిరంగా తీసుకుంటే మూర్ఛ నిరోధక మందులు ప్రభావవంతంగా పనిచేస్తాయి.



ఒక దినచర్యను ఏర్పాటు చేసుకోవడం – బహుశా మందుల సమయాన్ని పళ్ళు తోముకోవడం లేదా భోజన సమయాలతో అనుసంధానించడం – క్రమబద్ధతను కొనసాగించడంలో సహాయపడుతుంది. తల్లిదండ్రులు మగత, మానసిక స్థితి మార్పులు, తలతిరగడం లేదా చర్మపు దద్దుర్లు వంటి దుష్ప్రభావాల కోసం పర్యవేక్షించాలి మరియు ఆందోళనలు తలెత్తితే వెంటనే వారి వైద్యుడిని సంప్రదించాలి. వైద్య పర్యవేక్షణ లేకుండా అకస్మాత్తుగా మందులను ఆపడం వల్ల తీవ్రమైన మూర్ఛలు వస్తాయి మరియు వాటిని ఎల్లప్పుడూ నివారించాలి.

బాత్రూమ్‌లలో సాధారణ జాగ్రత్తలు, ఈత కొట్టేటప్పుడు పర్యవేక్షణ, మరియు మూర్ఛ ప్రథమ చికిత్స గురించి ఉపాధ్యాయులకు మరియు సంరక్షకులకు తెలియజేయడం సహాయక భద్రతా వలయాన్ని సృష్టిస్తాయి. అయితే, మూర్ఛ ఉన్న పిల్లలను అనవసరంగా పరిమితం చేయకూడదు. పాఠశాలలో పాల్గొనడం, సహేతుకమైన జాగ్రత్తలతో క్రీడలు, అభిరుచులు మరియు సామాజిక కార్యకలాపాలు ఆత్మవిశ్వాసం మరియు భావోద్వేగ బలాన్ని పెంపొందిస్తాయి.

మూర్ఛ యొక్క భావోద్వేగ కోణం కూడా అంతే ముఖ్యమైనది. కొంతమంది పిల్లలు బహిరంగంగా మూర్ఛ వస్తే ఇబ్బందిగా లేదా భయంగా అనిపించవచ్చు. ఇంట్లో బహిరంగ సంభాషణలు ఈ భావాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి వీలు కల్పిస్తాయి. తల్లిదండ్రులు కనిపించే ఆందోళనతో కాకుండా ప్రశాంతమైన భరోసాతో స్పందించినప్పుడు, పిల్లలు స్థితిస్థాపకతను అభివృద్ధి చేసుకుంటారు. ఆందోళన లేదా తక్కువ మానసిక స్థితి కొనసాగే పరిస్థితులలో, వృత్తిపరమైన కౌన్సెలింగ్ విలువైన మద్దతును అందిస్తుంది.

రోజువారీ దినచర్యలలో స్థిరత్వం తరచుగా మెరుగైన మూర్ఛ నియంత్రణకు దారితీస్తుంది. క్రమం తప్పకుండా నిద్ర, సమతుల్య భోజనం, తగినంత హైడ్రేషన్, యోగా లేదా తేలికపాటి వ్యాయామం వంటి ఒత్తిడి నిర్వహణ పద్ధతులు మరియు ఆలస్యంగా రాత్రి స్క్రీన్ ఎక్స్‌పోజర్ పరిమితంగా ఉండటం ఇవన్నీ నాడీ స్థిరత్వానికి దోహదం చేస్తాయి. చిన్న రోజువారీ అలవాట్లు కాలక్రమేణా అర్థవంతమైన తేడాను కలిగిస్తాయి.

చివరగా, తల్లిదండ్రులు తమ భావోద్వేగ శ్రేయస్సును జాగ్రత్తగా చూసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న బిడ్డకు మద్దతు ఇవ్వడం కష్టతరం కావచ్చు. ఆరోగ్య సంరక్షణ నిపుణుల నుండి మార్గదర్శకత్వం తీసుకోవడం, సహాయక బృందాలతో కనెక్ట్ అవ్వడం మరియు కుటుంబంలో బాధ్యతలను పంచుకోవడం వల్ల సంరక్షకుల అలసటను నివారించవచ్చు. తల్లిదండ్రులు సమాచారం మరియు మద్దతును అనుభవించినప్పుడు, పిల్లలు ఆ స్థిరత్వాన్ని గ్రహిస్తారు.

మూర్ఛ అనేది కలలకు మాత్రమే పరిమితం కాదు. మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న చాలా మంది పిల్లలు విద్యాపరంగా రాణిస్తారు, సృజనాత్మక ప్రతిభను అనుసరిస్తారు, క్రీడలలో పాల్గొంటారు మరియు స్వతంత్ర పెద్దలుగా ఎదుగుతారు. వైద్య సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతులు మరియు కరుణతో కూడిన కుటుంబ మద్దతుతో, మూర్ఛ దాని నిర్వచించే లక్షణం కంటే జీవితంలో నిర్వహించదగిన భాగంగా మారుతుంది. జ్ఞానం, తయారీ, స్థిరమైన ప్రోత్సాహంతో, కుటుంబాలు తమ పిల్లలు మూర్ఛతో జీవించడానికి మాత్రమే కాకుండా – దానితో సంబంధం లేకుండా నమ్మకంగా బాగా జీవించడానికి కూడా అధికారం ఇస్తాయి.



**డాక్టర్ రోహిత్ కిరణ్ చెరుకూరి**
**ఎంబిబిఎస్ (పీడియాట్రిక్స్),**
**ఫెలోషిప్ ఇన్ పీడియాట్రిక్ న్యూరాలజీ**
**ఎండి (పిజిడిడిఎన్),**
**కన్సల్టెంట్ పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్,**
**డెవలప్‌మెంటల్ పీడియాట్రిషియన్**

# రంజాన్ పవిత్రతకు నిదర్శనంగా ఇఫ్తార్ విందు

## తార్నాకలో మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం

**సికింద్రాబాద్ (జనంసాక్షి) :** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని గ్రేటర్ హైదరాబాద్ నగర మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డితో కలిసి తార్నాకలోని తమ నివాసంలో ముస్లిం సోదరుల కోసం ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్‌కు చెందిన ముస్లిం సోదరులు, యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి గారు మాట్లాడుతూ, రంజాన్ మాసం త్యాగం, సహనం, మానవత్వం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. మతాలకతీతంగా అందరూ ఐక్యతతో జీవించాలన్నదే ఈ పండుగ అసలైన సందేశమని



తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం సోదరులు, శ్రీలత శోభన్‌రెడ్డికి, శోభన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, వారి సేవాభావాన్ని కొనియాడారు. ఇలాంటి సౌహార్ద కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అభిప్రాయపడ్డారు.

# తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్‌గా పట్లోళ్ల నర్సింలు





**తాండూరు మార్చి 2(జనంసాక్షి) :** తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా మాజీ డీపీసీ సభ్యులు, పట్లోళ్ల నర్సింలు నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్‌గా ఉన్న సాయిపూర్ బాల్ రెడ్డి ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన స్థానంలో మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలును మార్కెట్ కమిటి చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో మార్కెట్ కమిటి చైర్మన్‌గా అవకాశం కల్పించడం పట్ల తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి పట్లోళ్ల నర్సింలు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల కోసం, మార్కెట్ కమిటి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.



# మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్

**కుత్బుల్లాపూర్ మార్చి 2 ( జనం సాక్షి) :** ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ వేడుకలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ మద్దూర్ నగర్ లో మైనారిటీ నాయకులు ముంతాజ్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది అన్నారు. ఎంతో నిష్టతో నిర్వహించి ఉపవాస దీక్షలు ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు రుద్రా అశోక్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్

## 4వ వార్డు కౌన్సిలర్ షాబాద్ కిషన్

**మొయినాబాద్, మార్చ్ 02, జనంసాక్షి:** మొయినాబాద్ సీఐ జీ.పవన్ కుమార్ రెడ్డిని సోమవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో మొయినాబాద్ మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ షాబాద్ కిషన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువతో ఘనంగా సన్మానించి మొక్కను అందించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కౌన్సిలర్ షాబాద్ కిషన్ మాట్లాడుతూ... మున్సిపాలిటీ అభివృద్ధిలో తమకు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. పాలనపరమైన విషయాలల్లో తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఈ సందర్భంగా సీఐ జీ.పవన్ కుమార్ రెడ్డి కౌన్సిలర్ షాబాద్ కిషన్కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు లక్ష్మీపతి యాదవ్, జిల్లా గోరక్ష ప్రాముఖ్ కాసుల సురేష్ గౌడ్, మొయినాబాద్ మండల, మున్సిపల్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పరిమళ రవిందర్ జన్మదిన వేడుకలు

**తాండూరు మార్చి 2(జనంసాక్షి) :** తాండూరు సిస్టర్స్‌గా గుర్తింపు పొందిన మాజీ కౌన్సిలర్ పరిమళ రవీందర్ జన్మదినోత్సవం పురస్కరించుకుని తన నివాసంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ సిస్టర్స్ గా గుర్తింపు పొందిన మాజీ కౌన్సిలర్ శోభ రాణి తన మిత్రురాలు పరిమళకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిరునవ్వుతో పలకరిస్తూ జన్మదిన వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. దీంతో జన్మదిన వేడుకలకు హాజరైన బంధువులు ప్రముఖులు తాండూర్ సిస్టర్స్ గా గుర్తింపు పొందిన వీరిద్దరి కలయికను చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మరెన్నో ఉత్తమ పదవులు అధిరోహించాలని మనసారా ఆకాంక్షించారు.

# విద్యతోనే భవిష్యత్తుకు బంగారు బాట

## సేవే నిజమైన సంబరాలు : మాజీ కౌన్సిలర్ గడ్డాల పరిమళ రవీందర్.



**తాండూరు మార్చి 2(జనంసాక్షి) :** విద్యతోనే భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని మాజీ కౌన్సిలర్ గడ్డాల పరిమళ రవీందర్ పేర్కొన్నారు.మాజీ కౌన్సిలర్ గడ్డాల పరిమళ రవీందర్ జన్మదినవేడుకలను అంగన్వాడీ కేంద్రంలో సేవా కార్యక్రమంగా నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా చిన్నారులతో ఆప్యాయంగా మమేకమై వారి భవిష్యత్తు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే విధంగా జన్మదినాన్ని జరుపుకోవడం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అభిమానులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.పిల్లలకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేయడంతో పాటు స్వీట్లు కూడా అందజేశారు. విద్యే భవిష్యత్తుకు బాటవేస్తుందనే సందేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అహంకారాన్ని వదిలేసి భక్తి మార్గంలో నడవడమే కామదహనం

**తాండూరు మార్చి 2(జనంసాక్షి) :** రంగుల పండగ హోలీకి ఒక రోజు ముందు నిర్వహించే అత్యంత ముఖ్యమైన ఘట్టం 'హోలికా దహనం'. దీనినే 'కామదహనం' అని పిలుస్తారు. సోమవారం తాండూరు పట్టణంలో ని హెచ్ బి కాంప్లెక్స్ ఎదురుగా భక్తిశ్రద్ధలతో కామ దహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వేడుక, కేవలం కట్టెలను కాల్చడం మాత్రమే కాదు. ఇది అహంకారాన్ని, చెడు ఆలోచనలను వదిలేసి, భక్తి మార్గంలో నడవాలనే సందేశాన్ని ఇస్తుందన్నారు. అధర్మానికి పాల్పడేవారు ఎంతటి శక్తిమంతులైనా నాశనమవుతారని వెల్లడించారు.హోలికా దహనం రోజున వీధి కూడళ్లలో కర్రలు, ఎండిన ఆకులు, పిడకలతో పెద్ద కుప్పను వేస్తారు. దీనిని హోలికకు ప్రతీకగా భావించి పూజలు చేస్తారు. ఆ కట్టెలకు నిప్పు పెడతారు. ప్రజలు ఆ మంటల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పాటలు పాడతారు. పాత వస్తువులను, మనసులోని నెగటివ్ ఆలోచనలను ఆ మంటల్లో వేస్తున్నట్లుగా భావిస్తారు. ఆ మంటల నుంచి వచ్చిన బూడిదను పవిత్రంగా భావించి నుదుట ధరిస్తారు.. ఆపదలో ఉన్నప్పుడు భగవంతుడిని స్మరించి, ఎన్ని కష్టాలు వచ్చినా నీతిగా ఉండాలని తెలిపారు.అలాగే వాతావరణంలో మార్పులు వచ్చే ఈ సమయంలో, మంటల వల్ల వచ్చే వేడి పరిసరాల్లోని క్రిములను చంపేస్తుందని.. చర్మ వ్యాధులను అడ్డుకుంటుందని వెల్లడించారు.




# శివన్నగూడ గ్రామ అభివృద్ధి కోసం కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్ రాపోలు యాదగిరి

## గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి అని వినతి పత్రం



**మర్రిగూడ,మార్చి 02( జనం సాక్షి ) :** శివన్నగూడ గ్రామ అభివృద్ధి కోసం కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్ రాపోలు యాదగిరి. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ను కలిసి శివన్నగూడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు అటు గ్రామ అభివృద్ధికి సహకరించాలని శివన్నగూడ గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు మేతరి యాదయ్య పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో విద్యా విప్లవానికి శ్రీకారం

విద్యావేత్తలు, గ్లోబల్ ఎక్స్‌పర్ట్స్‌తో చర్చలు జరిపి నివేదిక సిద్ధం చేసింది.

**కొత్త విద్యా విధానంలో ప్రధానాంశాలు:**

- తెలంగాణ పబ్లిక్ స్కూల్స్: 100 నియోజకవర్గా ల్లో 200 పాఠశాలలు అత్యాధునిక ప్రయోగశా లలు, లైబ్రరీలు, క్రీడా సౌకర్యాలతో సమగ్ర విద్యా సంస్థలుగా మార్పు.
- ప్రతి స్కూల్‌లో సుమారు 1,500 మంది విద్యార్థులకు వసతులు.
- స్కూల్ బస్సు నెట్‌వర్క్: దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం గ్రామాలు, బస్తీలను పాఠశాలలతో అనుసంధానం.
- ఇంటర్ విద్యా విధానం: ఇంటర్‌ను స్కూల్ ఎడ్యుకేషన్‌లో కలపడం.
- ఫీజు నియంత్రణ: ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు కమిషన్.
- ఉపాధ్యాయుల పనితీరు: ఆటోమేటిక్ ప్రమోషన్లు రద్దు, పనితీరు ఆధారంగా ప్రమోషన్.
- 2,000 పాఠశాలల ఆధునీకరణ: ప్రయోగశాలలు, లైబ్రరీలు, క్రీడా సౌకర్యాలతో మార్పు.

సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించి, రాబోయే ఆర్థిక సంవత్సరంలోనే అవసరమైన బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ప్రీ-స్కూల్ నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు 12 అధ్యాయాలతో కూడిన నివేదికలో సాంకేతిక విద్య, ఓపెన్ లెర్నింగ్, పాలనాపరమైన సంస్కరణలపై కీలక సిఫార్సులు ఉన్నాయి.

నాణ్యమైన విద్యను తెలంగాణ బిడ్డలకు అందించడమే లక్ష్యంగా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తామని కలాల్ చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. ప్రజా పాలనలో మాత్రమే విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు సాధ్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, మాటల ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. ఈ నిర్ణయం పేద విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో తోడ్పాటును అందిస్తుందని పేర్కొన్నారు.



## బిజెపి పార్టీ జెండా ఆవిష్కరించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

నవాబుపేట్ మార్చి 2 (జనం సాక్షి) : నవాబుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 30 ఫీట్ల జెండా ఆవిష్కరణ... బిజెపి నవపేట్ మండల అధ్యక్షులు చంద్రకాంత్ అధ్యక్షతన మండల కేంద్రంలో బిజెపి 30 ఫీట్ల జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిబిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ రత్నం ముఖ్య అతిథులుగా హాజరై తొలుత ఎల్లకొండ జాతర లో భాగంగా శ్రీ పార్వతి పరమేశ్వర రావు దర్శనం చేసుకొని పగనంతరం రాలీగా మండల కేంద్రానికి వచ్చి జెండాను ఎగరవేసి రాబోవు ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలని, సిద్ధాంతాలతో పాటు రాజ్యాధికారం కూడా ప్రవరాజ్య స్థాపనకు ఎంతగానో తోడ్పడుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ సెల్ కో కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి శ్రీధర్ జిల్లా నాయకులు జగన్,గాలయ్య,సర్పంచులు శేఖర్, మల్లేశం, చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, భీమ్ రెడ్డి రత్నం ఉపసర్పంచులు రాజశేఖర్ రెడ్డి, ధీరత్ రెడ్డి, అర్జున్ సీనియర్ నాయకులు,కళ్యాణ్ రావు మల్లేశం, రమేష్,మాణిక్యం రామ్ రెడ్డి,పద్మారావు, మాజీ సర్పంచులు జైపాల్ రెడ్డి, గోపాల్ గౌడ్,రామచంద్రయ్య,అశోక్, యువ నాయకులు శ్రీహరి, శివ నందకిషోర్ గౌడ్,శ్రీకాంత్ పరమేష్, దళిత మూర్ఛ నాయకులు శ్రీనివాస్, లక్ష్మణ్, ఓబిసి మోర్చా నాయకులు శివ ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కాప్రా ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు



కాప్రా, మార్చ్ 2 (జనం సాక్షి) : నూతనంగా ఎన్నికైన కాప్రా ప్రింట్ మీడియా ప్రధాన పత్రికల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. పాత్రికేయుల అభ్యున్నతికి తన సంపూర్ణ తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలు... ఇబ్బందులను ఎప్పటికప్పుడు వెలికి తీసి జర్నలిజం విలువలను పెంచేలా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లయన్ వడ్లోజు జ్యోతిర్మయా చారి, ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శ్రీనివాస్, కోశాధికారి వట్టిపల్లి సురేష్, ఉపాధ్యక్షులు పలుగుల పవన్, లక్కిడి బాల్ రెడ్డి, కార్యనిర్వహణ కార్యదర్శి గడ్డమీది బాలరాజు గౌడ్, కార్యదర్శి రోజా రాణి తో పాటుగా క్లబ్ సలహాదారులు, కమిటీ ప్రతినిధులు చంద్రమౌళి, కేసీ మోహన్, సత్యనారాయణ, కడియాల రమేష్, శ్రీనివాసరావు, ఉల్లోజు శ్రీనివాస్, వేముల శంకర్, సహదేవా చారి, నర్సింగ్ గౌడ్, గుమ్మడి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి ఘనంగా నిర్వహణ

**చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి ని పురస్కరించుకుని జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో సోమవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, శాసనసభ స్పీకర్ పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు శ్రీపాదరావు అని కొనియాడారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో ఆయన విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవప్రదమైన విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ (ఇన్‌చార్జ్) చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు నిర్మూలన కోసం చైతన్య రథయాత్ర

**జెండా ఊపి ప్రారంభించిన మండల తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్**

**పెద్దేముల్ మార్చ్ 02(జనం సాక్షి)** బాల్య వివాహాలు నిర్మూలన కోసం చైతన్య రథయాత్ర ను మండల తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్. జనగాం సర్పంచ్ అరుణ, సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలో సాధన సంస్థ ప్రతినిధులతో బాల్య వివాహల నిర్మూలన కోసం చైతన్య రథ యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామమాలో బాల్య వివాహల అరికట్టేందుకు సాధన సంస్థ ప్రతినిధులు అవగాహన కల్పించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. గ్రామాలలో అవగాహన లేక అమ్మాయి కి 18సంవత్సరాలు నిండా కుండ అలాగే,అబ్బాయి 21సంవత్సరాలు నిండని వారికి వివాహం చేయరాదనిఅన్నారు. బాల్యవివాల పట్ల గ్రామాలలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే గ్రామాలలో బాలకార్మికులు లేకుండా బాల్య వివాహలు జరుగకుండా మీ గ్రామ పంచాయతీ గ్రామసభల్లో మాట్లాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు. ఏపీవో నర్సింలు. ఆర్ఐ రిచ్చర్డ్ సైమన్. జిపిఓ. హరిత. బిచ్చమ్మ. సాధన సంస్థ కో ఆర్డినేటర్ నర్సిములు సాధన ప్రతినిధులు గౌరీ రమేష్ పవన్ పాల్గొన్నారు




## పరిశ్రమలలో భద్రత పాటిలించాలి

**కార్మికులకు భద్రతపై అవగాహన కల్పించాలి : డీసీఐఎఫ్ వైదేహి**

మహేశ్వరం,మార్చి2(జనంసాక్షి):పరిశ్రమలలో భద్రత పాటించాలని ఫ్యాక్టరీల శాఖ డిప్యూటీ చీఫ్ ఇనస్పెక్టర్ విదేహి అన్నారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గంలోని ఈసిటీలో జాతీయ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీఐఎఫ్ వైదిహి మాట్లాడుతూ...అన్ని పారిశ్రామిక యూనిట్లలలో చురుకైన భద్రతా సంస్కృతిని నిర్మించుకోవాలన్నారు. పరిశ్రమలల్లో ఆరోగ్య పద్ధతులను బలోపేతం చేయాలన్నారు. కార్యాలయ భద్రత,ఆరోగ్యం,రోడ్డు సెఫ్టీ పట్ల కార్మికులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యాలయ భద్రత బలోపేతం చేయడం పట్ల ఫ్యాబ్ సిటీ పరిశ్రమల సమష్టి నిబద్ధతతో ర్యాలీ నిర్వహించడం అభినందనీయమన్నారు. ర్యాలీలో రెనెసిస్, వెస్ట్ కోస్ట్, హెచ్ఎఫ్సి ఎర్రేడియంట్, ఓరియంట్ ఎలెక్ట్ పరిశ్రమలలో పనిచేసే సిబ్బంది, పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

**మేడ్చల్ జిల్లా ప్రజావాణిలో వినతి చేసిన ఏఐవైఎఫ్ బృందం**




**కాప్రా మార్చ్ 2 (జనం సాక్షి)** : జిల్లాలో వేలాది మంది విద్యావంతులైన నిరుద్యోగ యువతకు పోటీపరీక్షల సన్నద్ధత కోసం జిల్లా వ్యాప్తంగా ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్యర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ విజయందర్ రెడ్డి కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి సల్మాన్ బేగ్, టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ గ్రూప్ 1,2,3,4,ఎస్ఐ, కాన్స్టేబుల్, ఫైర్ మెన్, జైల్ వార్డెన్,స్కూల్ అసిస్టెంట్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతకు సరైన శిక్షణా అవకాశాలు లేవని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువత కోచింగ్ సెంటర్లు లేక, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లను ఆశ్రయిస్తే ఆ కోచింగ్ కేంద్రాల్లోని యాజమాన్యం విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తున్నాయని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన యువతకు సరైన మార్గదర్శకత్వం మరియు శిక్షణ పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీని వల్ల గ్రామీణ మరియు పేద కుటుంబాలకు చెందిన యువతకు బాసట అవసరం అన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనున్న జాబ్ క్యాలెండర్ అనుగుణంగా, ప్రస్తుతం పోటీ పరీక్షలు కోసం, సమగ్ర కోచింగ్ మరియు ప్రామానిత అధ్యయన కేంద్రాలను జిల్లాలో ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా కోచింగ్ సెంటర్లతో ఏర్పాటుతో పాటు నిష్ణాత అధ్యాపకులతో బోధన జరపాలని,పోటీ పరీక్షలకు ఆవసరమైన పుస్తకాలు, టెస్ట్ పేపర్లు అందుబాటులో ఉంచాలన్నారు. కోచింగ్ పొందాలనే అభ్యర్థులు జిల్లా ఎంప్లాయిమెంట్ శాఖ ద్వారా దరఖాస్తు చేసేలా ప్రణాళిక రూపొందించాలని వారు డిమాండ్ చేశారు.